IMMANUEL BIBLE COLLEGE
Chrstianpet NIDUBROLU

# గలతీయులకు వ్రాసిన పత్రిక పరిచయము - Introduction to Galatians

రెవ పీటర్ ఈవెన్సన్ Rev Peter Evensen | జూలై 2016

## రచయిత - Author

ఈ పత్రిక ప్రారంభంలోనే పౌలు తనను రచయితగా పరిచయం చేసుకొంటున్నాడు.

గలతీ 1:1 మనుష్యుల మూలముగానైనను ఏ మనుష్యునివలననైనను కాక, యేసుక్రీస్తు వలనను, ఆయనను మృతులలోనుండి లేపిన తండ్రియైన దేవునివలనను అపొస్తలుడుగా నియ మింపబడిన పౌలను నేనును....

## గ్రహీతలు - Recipients

**రెండవ వచనంలో ఎవరికీ ఈపత్రిక వ్రాస్తున్నాడో పౌలు చెప్పుచున్నాడు. (వచనం 2)** గలతీయలోనున్న సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది. ఈ లేఖ ప్రత్యేకత ఏమంటే, కేవలము ఒక సంఘమునకు పరిమితము కాకుండా, రోమ ప్రభుత్వ పరగణాలోని గలతీ జిల్లాలో ఉన్న అన్ని సంఘాల సమూహానికి ఈ పత్రిక వ్రాయడం జరిగింది.
గలతియ అనునది ఉత్తర-మధ్య ఆసియా మైనర్ లో ఉన్న భూభాగానికి ఇచ్చిన పేరు. ఇక్కడ నివసిస్తున్న గలతీయులు మొదట ఫ్రాన్స్ నుండి వలస వచ్చారు. ఈ ప్రాంతం తరువాత రోమన్ల నియంత్రణలోకి వచ్చినప్పుడు అక్కడ నివసిస్తున్న ప్రజలను బట్టి దీనికి గలేషియా అను పేరు 25 బి.సి. లో మార్చబడింది. ఈ గలేషియ యొక్క రోమన్ ప్రావిన్స్ సరిహద్దులు మనం గమనిస్తే ఈ గలేషియా అనగా కేవలం గలతీయులు నివసించు ప్రాంతమే కాకుండా దానికి మరికొన్ని దక్షిణ ప్రాంతాలు పిసిదియ, ఇసురియా లికోనియా మరియు తూర్పు ఫ్రిగియాలో ఒక భాగం చేర్చి గలేషియాగా పిలిచారు.

పౌలు వ్యక్తిగతంగా ఈ సంఘాలన్నిటిని సందర్శించారు:

గలతీ1:8-9 మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక. మేమిది వరకు చెప్పిన ప్రకారం ఇప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక.

గలతీ 4:13-15 మీరు నాకు అన్యాయము చేయలేదు. మొదటిసారి శరీరదౌర్బల్యము కలిగినను నేను సువార్త మీకు ప్రకటించితినని మీరెరుగుదురు. అప్పుడు నా శరీరములో మీకు శోధనగా ఉండిన దానినిబట్టి నన్ను మీరు తృణీకరింపలేదు, నిరాకరింపనైనను లేదు గాని దేవుని దూతనువలెను,

క్రీస్తుయేసునువలెను నన్ను అంగీకరించితిరి. మీరు చెప్పుకొనిన ధన్యత ఏమైనది? శక్యమైతే మీ కన్నులు ఊడబీకి నాకిచ్చివేసి యుందురని మీ పక్షమున సాక్ష్యము పలుకుచున్నాను. (పౌలు శరీరంలోని ముల్లు? 2 కొరి 2:17ff)

మరియు పౌలు ఈ పత్రిక వ్రాయకముందు కేవలం ఇటీవల కాలంలోనే ఈ సంఘాలను సందర్శించినాడు

గలతీ 1:6 క్రీస్తు కృపనుబట్టి మిమ్మును పిలిచినవానిని విడిచి, భిన్నమైన సువార్తతట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది.

అపోస్తలుడైన పౌలు తన మొదటి సువార్త దండ యాత్రలో దక్షిణ గలతియ నగరాలైన అంతియొకయ, ఈకోనియ, లుస్త్ర మరియు దేర్బే గుండా రెండు సార్లు వెళ్ళినట్లు అపోస్తుల కార్యముల గ్రంథం తెలుపుచున్నది (13 & 14 అపొ.కా). మరల తన రెండవ సువార్త దండయాత్ర ప్రారంభంలో కూడా ఈ సంఘాలను దర్శించినట్లు అపోస్తలుల కార్యములు 15: 41-16: 5లో మనం చూడగలం.

## సందర్భం మరియు ఉద్దేశ్యము - Occasion and Purpose

పౌలు గలతీ జిల్లాలోని ఈ సంఘాలను దర్శించి వెళ్ళిపోయిన తరువాత కొంతమంది ఇతర బోధకులు ఈ సంఘాలకు వచ్చి సంఘాలకు కావలసిన అన్ని విషయాలు పౌలు వారికి బోధించలేదని కొన్ని ముఖ్యమైన విషయాలు పౌలు వారికి చెప్పలేదని బోధించారు. సువార్త మాత్రమే కాకుండా ధర్మ శాస్త్ర విధులు కూడా అనుసరించాలని గలతీ జిల్లాలోని సంఘ విశ్వాసులకు బోధించిన ఆ బోధకులే యూదా క్రైస్తవ మతబోధకులు. కేవలం మరణించి తిరిగిలేచిన యేసునందు విశ్వాసముంచిన చాలదని, మోషే ధర్మ శాస్త్ర విధులు కూడా అనుసరించాలని వారు బోధించారు. అంతేకాకుండా పౌలు నిజమైన అపోస్తులుడు కాడని ఒక నిజమైన క్రైస్తవ బోధకుడు కాదని చెప్పడం జరిగింది కారణం యేసు తన భూలోక పరిచర్య సమయంలో పౌలు అపోస్తలుడుగా యేసు ద్వారా పిలువబడలేదని వీరు గలతీ సంఘాల విశ్వాసులకు బోధించారు.

పౌలు తన నిజమైన అపోస్తలుడనని రుజువు చేసుకొనుటకు ఈ లేఖ అత్యవసరంగా వ్రాయవలసి వచ్చినది. అంతేకాకుండా నిజమైన కృపా సువార్తను రక్షించడానికి కూడా పౌలు ఈ లేఖ వ్రాయవలసి వచ్చినది. పై కారణాలను బట్టి ఈ పత్రికలో పౌలు క్రియల మూలమున కాకుండా కేవలము కృపా ద్వారా మాత్రమే మనము నీతిమంతులముగా తీర్చబడగలము అని స్పష్టంగా ప్రకటించాడు.

## వ్రాసిన సమయ సందర్భం - Date of Writing

అపోస్తలుల కార్యముల గ్రంథం 15 వ అధ్యాయంలో తేటగా చెప్పబడినట్లు ఎరుషలేము పెద్దల మహాసభ జరుగుటకు ముందు ఈ పత్రికను పౌలు భక్తుడు ఖచ్చితముగా వ్రాసియుండాలి. కారణం ఎరుషలేము పెద్దల మహా సభలో క్రైస్తవ విశ్వాసులు ధర్మ శాస్త్రమును అనుసరిచాలా వద్దా అనుదాని గురించి ఈ సభలో తీవ్రంగా

IMMANUEL BIBLE COLLEGE

చర్చించబడి క్రైస్తవ విశ్వాసులు ధర్మశాస్త్ర విధులను అనుసరించవలసిన పనిలేదని ఈ కౌన్సిల్లో తీర్మానం చేయడం జరిగినది. ఒకవేళ ఈ పత్రికను ఎరుషలేము పెద్దల మహా సభ తరువాత గనుక పౌలు వ్రాసి యుంటే గనుక ఆ మహాసభలో చేయబడిన మండలి నిర్ణయం మరియు తీర్మానం గురించి పౌలు ఖచ్చితంగా ఇక్కడ పేర్కొని యుండేవాడు

గలతీ 4:20 లో పౌలు ఈ విధంగా అంటున్నాడు. "మిమ్మునుగూర్చి యెటుతోచక యున్నాను; నేనిప్పుడే మీ మధ్యకు వచ్చి మరియొక విధముగా మీతో మాటలాడ గోరుచున్నాను." దీనినిబట్టి చూస్తే పౌలు గలతీయులకు చాల దూర ప్రాంతంలో ఉండి ఈ పత్రిక వ్రాశాడు. అపో.కా 15:2 ప్రకారం బహుశా పౌలు ఈ సమయంలో ఎరుషలేము పెద్దల సభకు వెళ్ళే ప్రయాణ మార్గంలో ఉన్నాడు. మరల వెనుకకు వెళ్లి వారిని దర్శించుటకు బదులుగా ఈ అత్యవసర లేఖను వ్రాసి వారికి పంపినాడు.
పౌలు తన రెండవ మిషనరీ ప్రయాణంలో మళ్ళీ ఈసంఘాలు సందర్శించారు. ఈపర్యటనలోనే వారికి యెరూషలేము కౌన్సిల్ నిర్ణయాలు చెప్పాడు.

పౌలు జెరూసలేం మార్గంలో ఈ లేఖ రాస్తూ ఉన్నాడు గనుకనే వారికి ఇతర సంఘాలయొక్క వందనాలు తెలియ జేయలేదు. సాధారణంగా పౌలు తన పత్రికలన్నిటిలో ఇతర సంఘాల నుండి వందనాలు కూడా తెలియ జేస్తూ ఉంటాడు. దీనికి బదులుగా 1వ అధ్యాయం 2వ వచనంలో ఈ విధంగా అంటున్నాడు. "నాతో కూడనున్న సహో దరులందరును, గలతీయలోనున్న సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది." తనతో కూడా ఎరుషలేము మహా సభకు ప్రయాణం చేయుచున్న తన సహచరుల గురించి ఇక్కడ వ్రాయు చున్నాడు.

ఈ విషయాలు ఆధారంగా చూస్తే, అపో.కా 15లో వ్రాయబడినట్లుగా తన మొదటి మిషనరీ ప్రయాణం తర్వాత కొద్దికాలానికే తాను ఎరుషలేమును మూడవ సారి దర్శించు సమయంలో వ్రాసాడు. పౌలు బహుశా ఆగస్టు 49లో ఈ లేఖను వ్రాసి యుండాలి. గలతీయులకు వ్రాసిన ఈ లేఖ పౌలు యొక్క మొదటి లేఖగా పరిగణించబడినది.

## సారాంశం - Content

పౌలు గలతీయులకు వ్రాసిన ఈ పత్రిక మూడు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు.
**1.భాగంలో** అనగా మొదటి రెండు అధ్యాయాలలో తన అపోస్తలత్వమును రక్షించు కొనుటకు వ్రాస్తున్నాడు. మిగతా పదకొండు మంది అపోస్తలుల మాదిరి పౌలు నిజమైన అపోస్తాలుడుకాడని కారణం ఇతడు యేసును చూచి యుండలేదని యేసు చేత పిలువబడి యుండలేదని యూదా బోధకులు గలతీయులకు బోధించినారు గనుక దానికి సమాధానంగా ఈ విధంగా వ్రాస్తున్నాడు:

గలతీ 1:1 మనుష్యుల మూలముగానైనను ఏ మనుష్యునివలననైనను కాక, యేసుక్రీస్తు వలనను, ఆయనను మృతులలోనుండి లేపిన తండ్రియైన దేవునివలనను అపొస్తలుడుగా నియ మింపబడిన పౌలను నేనును,

గలతీ 1:11-12 సహోదరులారా, నేను ప్రకటించిన సువార్త మను ష్యుని యోచనప్రకారమైనది కాదని మీకు తెలియ జెప్పు చున్నాను. మనుష్యునివలన దానిని నేను పొందలేదు, నాకెవడును దాని బోధింపనులేదు గాని యేసుక్రీస్తు బయలుపరచుటవలననే అది నాకు లభించినది.

గలతీ 1:15-16 అయినను తల్లిగర్భమునందు పడినది మొదలుకొని నన్ను ప్రత్యేకపరచి, తన కృపచేత నన్ను పిలిచిన దేవుడు నేను అన్యజనులలో తనకుమారుని ప్రకటింపవలెనని ఆయనను నాయందు బయలుపరప నను గ్రహించి నప్పుడు మనుష్యమాత్రులతో నేను సంప్రతింపలేదు.

గలతీ 2:6-9 ఎన్నికైన వారుగా ఎంచబడినవారియొద్ద నేనేమియు నేర్చుకొనలేదు; వారెంతటివారైనను నాకు లక్ష్యము లేదు, దేవుడు నరునివేషము చూడడు. ఆ యెన్నికైనవారు నాకేమియు ఉపదేశింపలేదు. అయితే సున్నతి పొందినవారికి బోధించుటకై సువార్త పేతురుకేలాగు అప్పగింపబడెనో ఆలాగు సున్నతి పొందనివారికి బోధించుటకై నాకప్పగింప బడెనని వారు చూచినప్పుడు, అనగా సున్నతి పొందినవారికి అపొస్తలుడవుటకు పేతురునకు సామర్థ్యము కలుగజేసిన వాడే అన్యజనులకు అపొస్తలుడనవుటకు నాకును సామర్థ్యము కలుగజేసెనని వారు గ్రహించినప్పుడు, స్తంభములుగా ఎంచబడిన యాకోబు కేఫా యోహాను అను వారు నాకు అనుగ్రహింపబడిన కృపను కనుగొని, మేము అన్యజనులకును తాము సున్నతిపొందినవారికిని అపొస్తలులుగా ఉండవలెనని చెప్పి, తమతో పాలివారమనుటకు సూచనగా నాకును బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి.

గలతీ 2:11-14 అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని; ఏలయనగా యాకోబు నొద్దనుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను గాని వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుకతీసి వేరై పోయెను. తక్కిన యూదులును అతనితో కలిసి మాయవేషము వేసికొనిరి గనుక బర్నబాకూడ వారి వేషధారణముచేత మోస పోయెను. వారు సువార్త సత్యము చొప్పున క్రమముగా నడుచుకొనకపోవుట నేను చూచినప్పుడు అందరి యెదుట కేఫాతో నేను చెప్పినదేమనగానీవు యూదుడవై యుండియు యూదులవలె కాక అన్యజనులవలెనే ప్రవర్తించు చుండగా, అన్యజనులు యూదులవలె ప్రవర్తింప వలెనని యెందుకు బలవంతము చేయుచున్నావు?

IMMANUEL BIBLE COLLEGE

**<u>2. భాగంలో</u>** అనగా 2 వఅధ్యాయం చివరినుండి 3 మరియు 4 అధ్యాయాలలో ధర్మ శాస్త్ర క్రియలమూలముగా కాకుండా విశ్వాసం వలన కృప ద్వారా మాత్రమే నీతిమంతులుగా తీర్చబడుదురు అను సిద్ధాంతాన్ని పరిరక్షిస్తున్నాడు.

గలతీ 2: 15-16 మనము జన్మమువలన యూదులమే గాని అన్య జనులలో చేరిన పాపులము కాము. మనుష్యుడు యేసు క్రీస్తునందలి విశ్వా సమువలననేగాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూల మున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మ శాస్త్రసంబంధ మైన క్రియలమూలమున గాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసు క్రీస్తునందు విశ్వాసముంచి యున్నాము; ధర్మశాస్త్ర సంబంధ క్రియలమూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా.

గలతీ 3:22-25 యేసుక్రీస్తునందలి విశ్వాస మూలముగా కలిగిన వాగ్దానము విశ్వసించువారికి అనుగ్రహింపబడునట్లు, లేఖనము అందరిని పాపములో బంధించెను. సము వెల్లడికాకమునుపు, ఇక ముందుకు బయలు పరచబడబోవు విశ్వాసమవలంబింపవలసిన వారముగా చెరలో ఉంచబడినట్టు మనము ధర్మశాస్త్రమునకు లోనైన వారమైతివిు. కాబట్టి మనము విశ్వాసమూలమున నీతి మంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడి పించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము

గలతీ 4:4-7 అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను;ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడి యున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. మరియు మీరు కుమారులై యున్నందుననాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను. కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవునిద్వారా వారసుడవు.

**<u>3. భాగంలో</u>** అనగా 5 మరియు 6 అధ్యాయాలలో క్రీస్తులో మనకు ఇవ్వబడిన స్వాతంత్ర్యమును పరిరక్షిస్తున్నాడు.

గలతీ 5:1 ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడిక్రింద చిక్కు కొనకుడి.

గలతీ 5:13 సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక్రియలకు హేతువు చేసికొనక, ప్రేమ కలిగినవారై యొకనికొకడు దాసుయుండుడెడి.

ఈ పత్రికలో,  సంఘాల్లో ఉన్న బలహీనమైన సహోదరులు మరియు తమ చెడ్డ బోధలతో వారిని దారి తప్పిస్తున్న అబద్ధ బోధకుల గురించి వివరిస్తున్నాడు. తప్పుడు బోధకు లోనై దారి తప్పుచున్న బలహీన సహోదరుల విషయమై పౌలు ఎంతో సహనంగా ఉంటూ వారిని తమ తప్పుడు బోధలతో సత్యము తగ్గించి అనేకులను దారి తప్పిస్తున్న వారిని తిరస్కరిస్తూ వారి బోధలను సహేతుకంగా వాక్యం ద్వారా ఈ క్రింది విధంగా ఖండిస్తున్నాడు:

గలతీ 1:8-9 మేము మీకు ప్రక టించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పర లోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రక టించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక. మేమిది వరకు చెప్పినప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక.

గలతీ 5:12 మిమ్మును కలవరపెట్టువారు తమ్మును తాము ఛేదించుకొనుట మేలు.

గలతీ 6:1-2. సహోదరులారా, ఒకడు ఏ తప్పితములోనైనను చిక్కుకొనినయెడల ఆత్మసంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదు నేమో అని తన విషయమై చూచు కొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివానిని మంచిదారికి తీసికొని రావలెను. ఒకని భారముల నొకడుభరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెర వేర్చుడి.

## గ్రంధ విభజన - Outline

1. పరిచయం (1: 1-5)

2. పౌలు  తన యొక్క అపోస్తలత్వమును రక్షించు కొనుట (1: 6-2: 21)

3. విశ్వాసం వలన కృప ద్వారా మాత్రమే రక్షణ సిద్ధాంతమును కాపాడుట (3: 1-4: 31)

4. సువార్తలో క్రైస్తవ స్వాతంత్ర్యము యొక్క రక్షణ (5: 1-6: 10)

5. ముగింపు (6: 11-18)




IMMANUEL BIBLE COLLEGE